# సమర్పణ

**ఎస్. శివనాగేశ్వరరావు**

శ్రీగౌరి ఆరోజు సా౦ ుం|త్రమే వస్తున్నది.
కిరీటికి ఆ విషయం ౕ ుడురోజుల క్రితం తెలి
సింది. తెలిసిన క్షణమే అత హృదయం లయ
తప్పింది. ఆమెను కలిసే క్ష ం కోసం అతను క్షణ
మొక యుగంలా ఎదురు ౕ ాడసాగాడు.
శ్రీగౌరిని తలుచుకుంటే చాల అతని హృదయం ఆనందంతో
ఉప్పొంగడమే కాదు- భయంత ఒణికింది. దిగులుతో
కృంగింది. సంతోషం భయం ద లు.. సమ్మిళి
తమై అతని మనసు చిత్రమైన ప స్థితిలో చిక్కు
పడింది.
శ్రీగౌరి అందమైన రూపు తలపుకొ్చ కిరీటి
తనువు చైతన్యంతో ండింది. కానీ అం బట్టని
ఆమె మనఃస్థితి జ్ఞప్తికొచ్చి భవిష్యత్ పట్ల యంతో
మనసంతా విషాదం అలుముకుంది.

శ్రీగౌరితో కిరీటి వివాహమై రెండు వసంతాలు గడిచాయి. మొదటి రాత్రి అతను ఎన్నెన్నో మధుర మైన తలపులతో ఆమెను కౌగలించుకున్నాడు. అందరి ఆడపిల్లల్లా శ్రీగౌరి అతని కౌగిలిలో గువ్వలా ఒదిగిపోలేదు. సిగ్గుతో ముఖం దాచుకోలేదు. కాస్తంత విసురుగానే అతన్ని దూరంగా తోసింది. ఆమె చర్యకు కిరీటి అచ్చెరువొందాడు. తీవ్రంగా కలత చెందాడు. అంతేగాని ఆమెపై మాత్రం కోప గించుకోలేదు.

ఆమె మనసు తెలుసుకోవడా
నికి అనునయంగా మాట్లాడబో
యాడు. ''నాకు నిద్ర వస్తున్నది'' అ శ్రీగౌరి
మంచం మీద ఉన్న తలగడ అందుకుని ందపడు
కుంది. అతను నిస్త్రాణంగా మంచం మీ
వాలాడు. మల్లెలు పరిచిన పక్కమీద ' ట్
డ్రీమ్స్' అని ఉన్న తలగడ అతన్ని వెక్కి ంచింది. ఆ రాత్రి అతనికి
నిదుర కరువయింది.
తెల్లవారినా శ్రీగౌరి భర్తతో దూరం ే మసలింది. మరలా మసక చీకటి
కమ్మింది. కిరీటి మనసు ఉండబట్టలేక ఆమె చేయి అందుకున్నాడు.
శ్రీగౌరి విసురుగా చేయి లాక్కుంది. విసురుకు చేయి గోడకు తగిలి
మట్టి గాజులు రెండు చిట్లి ముక్కలై క దపడ్డాయి.
కిరీటి కోపం అణచుకోలేకపోయాడ ''ఏముంది నీ మనసులో! సూటిగా
చెప్పు'' అని ఆమెను ప్రశ్నించాడు.

''మొన్నటివరకూ నీవెవరో, నేనెవరో! మూడుముళ్ళు వేసినంతనే నా శరీరం మీద అధికారం వచ్చేసిందా! సరసానికి అంత తొందరపడిపోవాలా?'' అని అంతే సూటిగా ప్రశ్నించింది శ్రీగౌరి. కిరీటి ఆ మాటలకు అవాక్కైపోయాడు.

అతనా క్షణమే డ్రెస్ చేసుకుని సూట్‌కేసు తీసుకుని బయలుదేరిపోయాడు. శ్రీగౌరి తల్లిదండ్రులకు అల్లుడికి కోపం వచ్చిందని తెలిసిపోయింది. శ్రీగౌరి తండ్రి కిరీటి చేతులు పట్టుకుని ''బాబూ! నిదానించు. మా అమ్మాయి కాస్తంత పెడసరం మనిషి. ఊహల్లో విహరించే మనస్తత్వం వలన ఆరడుగుల అందగాడు, ఆస్తిపరుడు, మంచి ఉద్యోగస్తుడు కావాలని పట్టుబట్టింది. మధ్యతరగతి మనిషిని. దాని కోరికలు ఎలా తీర్చగలను? అందుకే మందలించి నీతో వివాహం జరిపించాను. అదే దాని కోపం. నెమ్మదిగా తప్పు గ్రహించి సర్దుకుంటుంది.



ఇప్పుడు నీవు కోపం తెచ్చుకుని వెళ్ళిపోతే మాకు మనశ్శాంతి వుండదు'' అని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

సహజంగా కిరీటి మృదుస్వభావం గలవాడు. ఎవరినీ నొప్పించడం అతనికిష్టం ఉండదు. అందుకే ఆగిపోయాడు. అయితే అతను మరలా శ్రీగౌరిని దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయలేదు. ఎందు

**అడల్ట్స్ ఓన్లీ కథ! A**

## సరికొత్త గర్భనిరోధక పరికరం!



వంకరటింకరగా కనిపించే వెండి దారం లాంటి ఈ వస్తువు ఏదో అలంకరణ వస్తువనుకుంటే పొరపాటే. అత్యంత ఆధునికరీతిలో రూపొందించబడ్డ గర్భనిరోధక సాధనం ఇది. దీనిని 'పెరాగార్డ్-టీ 380 ఎ ఇంట్రాయుటెరైన్ కాపర్ కాంట్రాసెప్టివ్' అని అంటున్నారు. ఈ గర్భనిరోధక పరికరాన్ని గార్డెన్ హెరిస్ ఇంటర్నేషనల్ వారు త్వరలోనే అంతర్జాతీయ మార్కెట్లోకి విడుదల చేయబోతున్నారు.

వైద్య, ఆరోగ్య రంగంలో ఎంతో ప్రాముఖ్యతగల పరికరంగా దీనికి పరిగణన రాబోతున్నది.

-ఎ. పండరీనాథ్

కంటే తనేం పెద్ద అందగాడు కాదు. చేసేది గుమాస్తా ఉద్యోగం. శ్రీగౌరి ఊహల్లో విహ ంచే మనిషిని తెలిసాక ఆమెకు తను నచ్చలేదని ను తేలికగానే అర్థం చేసుకున్నాడు.

శ్రీగౌరి తల్లిదండ్రులు కూతురికి మంచి మాటలు చెప్పి ఆమెను భర్తతో కాపురానికి పిం చారు.

కాపురానికి వచ్చాక కూడా శ్రీగౌరి ఎడమ ుం, పెడముఖంగానే గడిపింది. కిరీటికి భార్య మీ ప్రేమ, కోరిక ఉన్నా- ఆమె తనంతట తాను న కౌగిలిలో చేరేవరకూ తొందరపడకూడదని కంట్రోల్ చేసుకున్నాడు.

ఆఫీసులో, బయట అందరూ కొత్తపెళ్ళి ు కని కిరీటి మీద జోకులు పేల్చేవారు. గుండె బాధ ఉన్నా పైకి మాత్రం చిరునవ్వు నవ్వడ ల వాటు చేసుకున్నాడు.

తను కొత్త పెళ్ళికొడుకునన్న నిజం కిరీటి ర చిపోయాడు. అతనికి శ్రీగౌరిని చూస్తే తన కానిదేదో తన ఇంట్లోవున్న ఫీలింగ్ కలిగేది. త నామెతో ముక్తసరిగా మాట్లాడేవాడు. శ్రీగౌ కూడా అంతే. అతనికి వండిపెట్టడం మాత్ర తన బాధ్యత అన్నట్లు ప్రవర్తించేది.

అక్కడ ఉండేది వాళ్ళిద్దరే కాబట్టి ఎవరికీ ుమానం రాలేదు. లేకుంటే వాళ్ళిద్దరి మధ్య 'ఏం' లేదన్న నిజం అందరిక తెలిసిపోయేది.

ఆరునెలలు గడిచాయి. ఒకరోజు సాయంత్ ం కిరీటి ఇంటికి వచ్చేసరికి ఎన్నడూ లేనిది శ్రీగౌరి ముస్తాబై ఉంది. అద చూసి ఆశ్చర్యపోయాడు కిరీటి.


ఆమె అతని స్నానానికి నీళ్ళు పెట్టి ''త్వరగ స్నానం చేయండి. గుడికి వెళ్దాం'' అంది. ఆమాత్రం దానికే సంతోషిం డు కిరీటి.

అతను స్నానం చేసి తెల్ల పైజమా, లాల్చీ వే సుకున్నాడు. శ్రీగౌరి అతనికి కాఫీ తెచ్చి చేతికి అందించింది. అంతవరకూ మె ఎన్నడూ కాఫీ భర్తచేతికి అందించలేదు. అతను కాఫీ తృప్తిగా తాగాడ

ఇద్దరూ రిక్షా ఎక్కి గుడికి బయలుదేరారు భార్య ప్రక్కన అలా కూర్చుంటే కిరీటికి సంతోషం అనిపించింది. త్తటి ఆమె ఒళ్ళు తన శరీరాన్ని స్పృశిస్తూవుంటే అతనికి చిత్రమైన అనుభూతి లిగింది.

రిక్షా దిగి దైవదర్శనం చేసుకున్నారు. కిరీటి ుడిమెట్ల దగ్గర భార్యకు పూలు కొన్నాడు.

ఇల్లు చేరేసరికి బాగా చీకటి పడింది. శ్రీగౌరి కిరీటికి భోజనం వడ్డించింది. అతను భోజనం చేసి పడక గది చేరాడు. అక్కడి ఏర్పాటు చూసి కిరీటి మనసు సంతోషంతో నిండిపోయింది. ప్రక్కమీద మల్లెలు పరిచి వున్నాయి. వెలిగించి వుంచిన అగరొత్తులు పరిమళాలు వెదజల్లుతున్నాయి. తాను భోజనం చేస్తుండగా శ్రీగౌరి ఆ ఏర్పాట్లు చేసిందని అర్థం చేసుకున్నాడు కిరీటి. జరగబోయేది అర్థమైనంతలోనే అతని తనువు కోరికతో వేడెక్కింది.




శ్రీగౌరి కూడా భోజనం పూర్తిచేసుకుని పడక గది చేరింది. భర్తను చూసి సమ్మోహనంగా నవ్వింది. ''నమ్మలేకపోతున్నాను. అంతా కలలా వుంది'' అన్నాడు కిరీటి. ఆమె మరోసారి మత్తుగా నవ్వింది.

కిరీటి ఆమెను కౌగిలిలో బంధించాడు. శ్రీగౌరి అభ్యంతరం చెప్పలేదు. అతనికో క్షణం తొలిరేయి జ్ఞాపకానికి వచ్చింది. ఇప్పటికైనా భార్యలో మార్పు వచ్చినందుకు అతను సంతోషంతో ఆమెను బలంగా హృదయానికి హత్తుకున్నాడు.

ఇద్దరూ శయ్యమీద చేరారు. ఎప్పటినుంచో దాహంగా ఉన్న వ్యక్తికి ఒక్కసారిగా అమృతభాండం దొరికితే ఎలా ఉంటుందో అలా ఉంది కిరీటి పరిస్థితి. అతనామెను తమకంతో అల్లుకుపోయాడు. శ్రీగౌరి కూడా అతని కదలికలకు అనుగుణంగా మసలింది. ఆ క్షణాలు అతని జీవితంలో మధురమైనవి. అతని దాహం తీరింది. తృప్తితో సేదతీరాడు.

శ్రీగౌరి మౌనంగా పడుకుని వుంది. కొద్ది క్షణాల నిశ్శబ్దం తరువాత ''థాంక్యూ గౌరీ'' అన్నాడు కిరీటి.

''ఎందుకు?'' అంది శ్రీగౌరి.


''ఇంత ఆనందాన్ని నాకు అందించినందుకు'' అన్నాడు కిరీటి.

''ఏం చేయను మరి? ఇరుగు పొరుగు వాళ్ళందరూ, పెళ్ళయి ఆరు నెలలు గడిచినా ఇంకా నెల తప్పలేదా?'' అని ఎగతాళి చేస్తున్నారు. అదే కాక నాకూ పిల్లలంటే ప్రాణం. అందుకే తప్పలేదు'' అంది శ్రీగౌరి.

ఆ మాటలు విన్నంతనే కిరీటి ఒళ్ళంతా ఒక్కసారిగా చల్లబడిపోయింది. భార్యలో మార్పు వచ్చింది. అందుకే తన దరిచేరింది అన్న సంతోషం ఎంతోసేపు నిలవలేదు. భార్య ఏ ఉద్దేశంతో తన కౌగిలిలో చేరిందో తెలిశాక అతనికి తనమీద

తనకే జాలి వేసింది.

ఆ తరువాత అతనెన్నడూ భార్యతో శారీరకంగా కలవడానికి ఆసక్తి చూపించ లేదు. అయితే శ్రీగౌరే ఆసక్తి చూపించేది. ఆ సమయాన అతను యాంత్రికంగా ప్రవర్తించేవాడు. ఆ తరువాత శ్రీగౌరిలో మరింత మార్పు వచ్చింది. భర్తను మాటి మాటి మాటలు అనసాగింది. ''నీవంటే ఇష్టం లేకపోయినా మనసు చంపుకుని పిల్లల కోసం నీకు దగ్గరయ్యాను. నాకా అదృష్టమూ లేకపోయింది'' అని గొణగడం మొదలుపెట్టింది.




''నీకు పిల్లలు పుట్టకపోతే నాదేనా లోపం?'' ఓరోజు నిలదీసాడు కిరీటి.

ఆ మాటకు ఆమెలో ఆగ్రహం పెల్లుబికింది. ''నచ్చని మొగుడితో, అందునా సంతానం ఇవ్వలేకపోయినవాడితో మరిక కాపురం చేయడం నా వల్ల కాదు. నేను పుట్టింటికి పోతాను'' అని సూట్‌కేసులో బట్టలు సర్దుకుంది.

భార్య మూర్ఖత్వానికి కిరీటికి అసహ్యం కలిగింది. కోపం అణుచుకోలేకపోయాడు.

''నీలాంటి భార్య ఇంట్లో ఉండడం కంటే పోవడమే నయం. మరిక నీ ముఖం చూపించకు'' అన్నాడు.

శ్రీగౌరి అతని వంక క్రోధంగా చూసి సూట్‌కేసుతో బయటకు నడిచింది.

శ్రీగౌరి పుట్టింటికి వెళ్ళి నెల దాటింది. ఈలోపు కిరీటి మనసులో కొంచెం అంతర్మథనం చెందాడు. అంతలో మామగారి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. ''శ్రీగౌరి జరిగినదంతా చెప్పింది. అందులో నీ తప్పేమీ లేదు. తప్పంతా అమ్మాయిదే. మేమూ అదే విషయం చెప్పాము. అమ్మాయిని ఈసారికి క్షమించు. ఆదివారం నీ దగ్గరకు పంపిస్తున్నాము. నేనే రావాలనుకున్నాను. కానీ ముఖం చెల్లక రావడం లేదు. పెద్దమనసుతో క్షమించు'' అన్నది ఉత్తర సారాంశము.

కిరీటి కూడా జరిగింది మరచిపోయి భార్య రాక కోసం ఎదురుచూడసాగాడు. శ్రీగౌరి వచ్చింది. ఆమెలో పశ్చాత్తాప భావము ఏ కోశానా కనిపించ లేదు. ఓ రోజున ''పుట్టింటికెళ్ళినప్పుడు డాక్టర్ దగ్గర పరీక్ష చేయించుకున్నాను. సంతానం కలగకపోవడానికి నాలో ఏ లోపమూ లేదని చెప్పారు'' అంది.

''నీలో ఏ లోపమూ లేదంటే నాలో లోపం ఉన్నట్లు కాదు. ఒక్కోసారి ఇద్దరిలో లోపం లేకపోయినా పిల్లలు పుట్టడం ఆలస్యమవుతుంది. ఒక్కోసారి పుట్టకపోవచ్చు కూడా!'' అన్నాడు కిరీటి.

అతను ఆమె దగ్గర కోపం తెచ్చుకోకూడదని శాంతంగా ఉండ ప్రయత్నించాడు.

''అందుకే సంతానం కలగడానికి ఒక ఉపాయం ఆలోచించాను'' అంది శ్రీగౌరి.

''ఏమిటది?'' అన్నాడు కిరీటి.

''అన్నవరం దగ్గర శివగంగ అనే ఊరు ఉందట. అక్కడున్న శివాలయం దగ్గరున్న కోనేటిలో స్నానం చేస్తే తప్పక పిల్లలు పుడతారట. ఒకసారి వెళ్ళి వస్తాను'' చెప్పింది శ్రీగౌరి.

''నీ ఇష్టం'' అన్నాడు కిరీటి.


శ్రీగౌరి మంచిరోజు చూసుకుని భర్తతో చెప్పి ఆ ఊరు ఒంటరిగా బయలుదేరింది.

★ ★ ★

అన్నవరంలో దిగి జట్కాలో శివగంగ చేరింది శ్రీగౌరి. సంతానం కోసం ఆరాటపడే చాలామంది స్త్రీలు అక్కడి కొలనులో స్నానం చేయడానికి వస్తుంటారు. శ్రీగౌరి శివాలయం చేరింది. అక్కడి వాళ్ళు శ్రీగౌరికి కొలను చూపించి అందులో స్నానం చేసి తడిబట్టలతోనే గుడిచుట్టూ నూట ఎనిమిది సార్లు ప్రదక్షిణం చేసి దైవదర్శనం చేసుకోమని చెప్పారు. అప్పటికి సాయం సమయమైంది. శ్రీగౌరి కొలనులో స్నానం చేసి గుడిమెట్లు ఎక్కుతుంటే ఓ బ్రాహ్మణుడు ఎదురయ్యాడు. అతని వయసు నలభైలోపు ఉంటుంది. పచ్చటి ఛాయ. మనిషి బలంగా మంచి దేహదారుఢ్యంతో ఉన్నాడు. ముఖంలో మంచి తేజస్సు ఉంది. కన్నుల్లో తెలియని ఆకర్షణతోపాటు తీక్షణత ఉంది.

అతను శ్రీగౌరిని గుచ్చి గుచ్చి చూశాడు. శ్రీగౌరి దృష్టి కూడా అతని మీద పడింది. ఎందుకో తెలియని కలవరం కలిగింది. తల దించుకుని చకచకా మెట్లు ఎక్కుతూ అప్రయత్నంగా వెనక్కు తిరిగి చూసింది. అతనామె వంకే దీక్షగా చూస్తున్నాడు.

ఆమె తడబాటుగా తల తిప్పుకుని గుడిచుట్టూ ప్రదక్షిణలు చేసింది. ఆ తరువాత దైవ దర్శనానికి వెళ్ళింది. అక్కడ మరలా ఆ బ్రాహ్మణుడు కనిపించాడు. అతనే అక్కడి అర్చకుడని శ్రీగౌరికి బోధపడింది. అతనామె నామధేయం, గోత్రం అడిగి తెలుసుకుని అభిషేకం చేసి, ''ఈ రాత్రి గుడి మంటపంలోనే విశ్రమించు. తప్పక సంతానవతివి అవుతావు'' అని ఆశీర్వదించాడు.

''అలానే స్వామీ!'' అని నమస్కరించింద శ్రీగౌరి. అతను ఆమెకు తీర్థం అందించాడు. ఆమె భక్తిప్రపత్తులతో స్వీకరి ) అక్కడే కూర్చుంది.

చీకటి పడి చాలాసేపయింది. అర్చకుడు ప్రగుడి తలుపులు మూసి వెళ్తూ ఆమెను సమీపించి ''నాపేరు శివదాసు. ఎదు గా కనిపిస్తున్నదే మా యిల్లు. ఏ అవసరం కలిగినా సందేహించక నావద్దకు రా!'' అన్నాడు. అతని మాటలు ఆమెను మంత్రముగ్ధురాల్ని చేసాయి. ఆమె నంగా తల పంకించింది.

శివదాసు చిన్నగా నవ్వి బయలుదేరిపోయా డు. కండలు తిరిగిన అతని దేహాన్ని మరోసారి చూడకుండా ఉండలేకపో యింది శ్రీగౌరి.

అర్ధరాత్రి పన్నెండు దాటింది. ఉపవాసం ఉండడాన శ్రీగౌరికి నిద్రపట్ట లేదు. అంతలో ప్రక్కన అలికిడి అయింది. శ్రీగౌరి కళ్ళు తెరిచింది. ఎదు రుగా శివదాసు.

అతని చేతిలో అరటిపళ్ళు ఉన్నాయి. ''శ్రీగౌరీ నీ తపస్సు ఫలించింది. నీవు తప్పక సంతానవతివి అవుతావు. ఈశ్వరుడు స్వప్నంలో సాక్షాత్కరించి ఈ విషయం విశదీకరించాడు. ఈ పళ్ళు ఆరగిం '' అన్నాడు.

శ్రీగౌరి మనసు సంతోషంతో నిండిపోయి ది. ఆమె ఆ పళ్ళు అందుకుంది. శివదాసు ఆమెకు చేరువుగా ఆసీనుడయ్యాడు. శ్రీగౌరి అరటిపళ్ళు కళ్ళకు అద్దుకుని ఆరగించింది.

శివదాసు శ్రీగౌరితో ''గౌరీ! మా ఇంటివ విశ్రమించుదువుగాని బయలు దేరు'' అన్నాడు. శ్రీగౌరి అతనివంక సందిగ్ధ గా చూసింది.

''పిచ్చిదానా! శివుని సాన్నిధ్యంలో భయం దుకు- రా!'' అని పైకి లేచాడు శివదాసు. శ్రీగౌరి అతన్ని అనుసరిం ంది.

శివదాసు ఆమెను తన ఇంటికి తీసుకెళ్ళాడు. ఆమె విశ్రమించడానికి చాప చూపించాడు. శ్రీగౌరి మేను వాల్చింది. కొద్ది క్షణాలకు ఆ గదిలోని దీపం ఆరిపోయింది. మరికొద్ది క్షణాలకు శివదాసు ఆమె సరసన చేరి శ్రీగౌరిని కౌగిలిలోకి తీసుకోబోయాడు. ఆమె ప్రతిఘ ంచింది.

''గౌరీ! ప్రతిఘటించక ఇది శివుని ఆజ్ఞగా భా వించు. నీవు తప్పక సంతానవ తివి అవుతావు. నేను శివుడ్ని. నీవు పార్వతివి. కు పండంటి బిడ్డ కలుగు తాడు. కాదనకు'' శివదాసు ఆమెను బలంగా కౌగిలించుకున్నాడు.

అతని మాటలు ఆమెను కట్టివడేసాయి. ఆ హృదయం మంచికి, చెడుకి మధ్య సంఘర్షణతో నలిగిపోసాగింది. ఒకవైపు ప్రతిఘటించాలని, మరోవైపు సంతానవతి కావాలని... ఒకవైపు అందగాడు ని భర్త రూపం... మరొక వైపు అందంగా, బలంగా ఉన్న శివదాసు గాఢ లిఖ్వంగం.

అంతలో ప్రక్క గదినుంచి సన్నటి మూలుగ వినిపించింది. శ్రీగౌరి భృకుటి ముడివడింది. అక్కడనుంచి 'దాహం... దాహం' అన్న హీనస్వరం దయనీ యంగా వినిపించింది.

''ఎవరో దాహంతో బాధపడుతున్నారు'' అంది శ్రీగౌరి.

''అది నా భార్య. రోగిష్టిది. దాన్ని పట్టించుకోకు'' శివదాసు తన పెదవు లతో ఆమె పెదవులు అందుకోబోయాడు.

శ్రీగౌరికి ఆ క్షణం తనకు కాస్తంత తలనొప్పి వస్తే తల్లడిల్లిపోయే భర్త గుర్తు కొచ్చాడు. ఒకసారి తనకు కాలిలో ముల్లు గుచ్చుకుంటే అది అతని గుండెలో శూలంలా దిగబడినట్లు భర్త బాధపడిన సంఘటన తలపుకొచ్చింది.

ప్రక్కనే దాహంతో అలమటిస్తున్న రోగిష్టి భార్యను విస్మరించి పర స్త్రీతో కామదాహం తీర్చుకోవడానికి ఆరాటపడుతున్న శివదాసు, శ్రీగౌరికి కాలనా గులా కనిపించాడు.

ఆమె అసహ్యంతో అతన్ని బలంగా ప్రక్కకు తోసి పైకి లేచింది. ప్రక్క గది లోకి వెళ్ళి శివదాసు భార్యకు అక్కడున్న కుండలోని మంచినీళ్ళు అందిం చింది. ఆమె దాహం తీర్చుకుని ''నిన్ను సంతానవతిని చేస్తానని ప్రలోభపెట్టి ఇక్కడకు తెచ్చాడు కదూ ఆ నీచుడు. అటువంటివాడితో మూడుముళ్ళు వేయించుకున్న పాపానికే ఈ శిక్ష!'' అని కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

శ్రీగౌరి అక్కడనుంచి వడివడిగా కదిలింది. అంతలో శివదాసు ఆమె చేతిని ఒడిసి పట్టుకున్నాడు. శ్రీగౌరి దక్షిణ హస్తం అతని చెంపను బలంగా తాకింది. ''నీవు నన్ను ఆపే ప్రయత్నం చేస్తే పెద్దగా అరిచి పదిమందినీ పిలు స్తాను'' అంది.

శివదాసు కన్నుల్లో భయం తొంగిచూసింది. ఆమె చేయి వదిలాడు. శ్రీగౌరి బయటకు నడిచింది.

★ ★ ★

శ్రీగౌరి మంచం మీద మల్లెలు పరచి ఉంచింది. సువాసనలు వెదజల్లే అగరొ త్తులు వెలిగించింది. భర్త తినడానికి పళ్ళు, ఫలహారాలు సిద్ధం చేసింది.

కిరీటి స్నానం చేసి పడక గది చేరగానే అక్కడి ఏర్పాట్లు చూసి ఆశ్చర్యపో యాడు. శ్రీగౌరి తెల్లచీర కట్టుకుని పాలగ్లాసుతో పడక గది చేరింది.

''ఏమిటిదంతా?'' అన్నాడు కిరీటి.

''ఈరోజు మన శోభనం'' అంది శ్రీగౌరి సిగ్గుతో తల వాలుస్తూ.

''శివగంగ వెళ్ళి వచ్చాక నీలో మార్పు వచ్చిందే'' అన్నాడు కిరీటి.

''గతం మరిక గుర్తుచేయవద్దు. ఈ క్షణం నుంచి కొత్త జీవితానికి స్వాగతం పలుకుదాం'' అంది శ్రీగౌరి.

ఆమె అతని దరిచేరింది. కిరీటి శ్రీగౌరి చేతిలోని పాలగ్లాసు అందుకుని టీపాయ్ మీద పెట్టి ఆమెను కౌగిలించుకున్నాడు. శ్రీగౌరి తొలిసారి భర్త కౌగి లిలోని మధురిమను అనుభవించింది.

ఇద్దరూ శయ్యమీద చేరారు. అతనామెను నిండు మనస్సుతో తన హృదయా నికి హత్తుకున్నాడు. శ్రీగౌరి పారవశ్యంతో కనులు మూసుకుంది. తనను ప్రాణాధికంగా ప్రేమించే భర్తకు ఈసారి ఆమె మనస్పూర్తిగా తనను తాను సమ ర్పణ గావించుకుంది. ఆ సమర్పణ మాతృత్వాన్ని మించిన సంతృప్తిని, సంతో షాన్ని ఆమె హృదయానికి అందించింది. ★

